



"చెరువు ఎండిపోతే గదా చేపలు బైట పడేది. హమ్మమ్మా... ఎంత మోసం. కొద్దిలో తప్పిపోయింది గాని లేకపోతే మా బావ నా నెత్తిన టోపీ పెట్టేవాడే. భగవంతుడి అనుగ్రహం నా మీద వుండబట్టి తప్పించు కున్నాను. బంగారం లాంటి పిల్లను లక్ష రూపాయల కట్నంతో ఆ దరిద్రుడికి కట్టబెట్టే వాడినే!" అంటూ కనిపించిన వాళ్ళందరితోనూ చెప్పసాగాడు రంగనాథం.

ఇంతకీ ఆ దరిద్రుడు ఎవరో కాదు. రంగనాథం మేనల్లుడే. కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి తండ్రి గోపాలరావుకి బేబీ ఫుడ్ తయారు చేసే ఫ్యాక్టరీ వుంది. జిన్నింగు మిల్లు, పెట్రోలు బంకు వగైరాలే గాక సినిమా థియేటర్ గూడా వుంది.

గోపాలరావుకి ఒక్కడే కొడుకు. భార్య ఆస్త్మా పేషెంట్. ఆ వ్యాధితోనే ఆమె పోయింది ఆమె పోయే లోపుగానే కొడుకు పెళ్ళి చెయ్యాలని ఆయన చాలా ప్రయత్నించాడు. కాని కృష్ణమూర్తి ఎమ్ బీ. బి.ఎస్. పూర్తయితేనే గాని పెళ్ళి చేసుకోనని పట్టు పట్టాడు. కృష్ణమూర్తి మొండివాడు అతనికి బుర్రకి తోచినట్టు చేస్తాడు తప్ప ఎవరి సలహా వినడు. చిన్నప్పటి నుంచీ అంతే. కొడుకు స్వభావం తెలిసి ఇక ఆయన ఒత్తిడి చెయ్యలేదు. కొడుకు చదువు పూర్తి కాకుండానే భార్య పోయింది. భార్య మరణం ఆయన్ని మానసికంగా క్రుంగదీసింది.

ఇప్పుడిక కృష్ణమూర్తి చదువు పూర్తయింది గనుక వెంటనే పెళ్ళి చేసి విశ్రాంతి తీసుకోవటానికి గోపాలరావు నిర్ణయించుకున్నాడు.

గోపాలరావు బావమరిది రంగనాథం బి. ఏ. చదువుతున్న తన కూతుర్ని లక్ష కట్నంతో ఇస్తానని వెంటబడ సాగాడు. తన అక్కగారే బ్రతికి వుంటే ఆమె వచ్చి అడిగి వుండేదనీ, అసలామె అంతిమ కోర్కె అదేననీ కన్నీరు కార్చాడు.

ఆయన చెల్లెలు అనసూయ తన పెద్ద కూతుర్ని చేసుకోమనీ లేకపోతే నుయ్యో గొయ్యో చూసుకుంటాననీ బెదిరిస్తూ ఇంట్లోనే తిష్ఠ వేసింది.

ఇక స్నేహితుడూ మెటల్ ఫ్యాక్టరీ యజమానీ అయిన శంకర్ ముఖర్జి (బెంగాలీ వాడనుకునేరు. మనవాడే.) తన కూతురు ఊర్మిళ యం బీ. ఫస్టియర్‌లో వుందనీ, భార్యా భర్తలు ఇద్దరూ డాక్టర్లయితే సంసారం సుఖంగా సాగిపోతుందనీ కన్పించినప్పుడల్లా బోర్ కొట్టేవాడు.

పంచదార ఫ్యాక్టరీలో భాగస్తుడు పరాంకుశం కృష్ణమూర్తిని "అల్లుడూ... అల్లుడూ..." అంటూ వెంటబడి ఇంపాలా కారులో ఫ్యాక్టరీకి లాక్కుని పోయేవాడు. ఐస్ గడ్డలు వేసి చెరుకు రసం తాగమని బలవంతం చేసేవాడు. "మా అమ్మాయిని చేసుకుంటే చెరుకు రసంలో స్నానం చేయిస్తానోయ్ అల్లుడూ!" అంటూ నసపోక్కులాడేవాడు.

"బాబోయ్! నన్ను చీమలు పీక్కుని తింటాయి." అని నవ్వేవాడు కృష్ణమూర్తి "మా బావ... మా బావ..." అంటూ పూసుకుని తిరిగేది పరాంకుశం కూతురు పావని.

పొగాకు కంపెనీ ప్రొప్రయిటర్ సుందరరావు వారానికొకసారి గుంటూరు నుంచి వచ్చి స్నేహితుడిని పరామర్శించిపోయేవాడు. "అబ్బాయి ఏమంటున్నాడు? ఈ సంవత్సరమైనా పెళ్ళి చేసుకుంటాడటనా! నన్ను మాత్రం మర్చిపోకు. కట్నం సంగతి నీకే వదిలేస్తున్నా! బ్లాంక్ చెక్కు యిస్తాను. నీ యిష్టం వచ్చిన అంకె వేసుకో!" అనేవాడు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరైనా వున్నారు లక్షలకు ఏకైక వారసుడు, అందగాడు బుద్ధిమంతుడు, పైగా డాక్టర్ ఇన్ని క్వాలిఫికేషన్సు వున్న వరుడి కోసం ఎందరైనా ఎరవేస్తారు. తమ అల్లుడు కావాలని ఆశపడతారు. అది సహజం.

ఎలక్షన్సులో ఎవరికి ఓటియ్యాలో తేల్చుకోలేని ఓటరులా, యిందులో ఏపిల్లను కోడలుగా చేసుకోవాలో తెలియక గోపాలరావు చిక్కులో పడిపోయాడు

ఆ చిక్కులో నుంచి బైట పడకముందే కారు యాక్సిడెంట్‌లో గోపాలరావు హఠాత్తుగా కన్నుమూశాడు.

కృష్ణమూర్తి ఒంటరివాడయ్యాడు. గోపాలరావు వుండగా బెల్లం చుట్టూ చేరిన చీమలా చేరిన బంధువులు, స్నేహితులు దూరం దూరంగా మసలసాగారు

చెరువు ఎండితేగదా చేపలు బైట పడేది?

గోపాలరావు పోయాక అసలు సంగతి బైట పడింది. గోపాలరావుకు ఆస్తికంటే అప్పులే ఎక్కువ వున్నాయి ఫ్యాక్టరీలు, మిల్లులు ఇల్లూ వాకిలీ అమ్మినా గూడా గూడా అప్పులు తీరవు

ఒక్కొక్కటిగా అన్నీ అమ్మకానికి పెట్టాడు కృష్ణమూర్తి

కార్చిచ్చులాగ ఈ వార్త బంధుమిత్రుల్లో వ్యాపించింది.

ఇప్పుడు పిల్లనిస్తానని ఎవరూ ముందుకు రావడం లేదు పైగా కనిపిస్తే ముఖం చాటు చేసుకుని తిరుగుతున్నారు గూడా !

కృష్ణమూర్తి అందుకు విచారించినట్టు కన్పించలేదు

మేనత్త గూడా మూటా ముల్లే సర్దుకుని పోయిన తర్వాత ఒంటరితనంతో తండ్రిని తలుచుకుని దుఃఖించాడు తండ్రి తనకు దూరమైపోతాడని కలలో గూడా వూహించలేకపోయాడు కృష్ణమూర్తి.

మనిషి జీవితంలో రేపు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు గదా! అదే విచిత్రం.

బేబీ ఫుడ్ ఫ్యాక్టరీలో పనిచేసే ఎకౌంటెంట్ శివరామయ్య యిప్పుడు కృష్ణమూర్తికి పెద్ద దిక్కయినాడు రోజూ వచ్చి కాసేపు పరామర్శించి ధైర్యం చెప్పేవాడు. వేదాంతం బోధించేవాడు.

"శివరామయ్యగారూ ! ఇప్పుడు నాకు మీకంటే ఆత్మీయులు ఎవరూ లేరు. నాకు కొంచెం సహాయం చేయగలరా." అన్నాడు కృష్ణమూర్తి ఒకరోజు.

"అంత మాటనకండి బాబూ ! మీరు ఫ్యాక్టరీ అమ్మివేసినా నా యజమాని నాన్నగారే. నాకు దేవుడి లాంటి వాడు. నేను మీకు సహాయం చెయ్యడం ఏమిటి ? మీరు ఆజ్ఞాపించండి." అన్నాడు శివరామయ్య వినయంగా.

"పెద్దవారు మీరలాంటి మాటలు అనగూడదు. నేను మీ బిడ్డ లాంటి వాడిని. నా పెళ్లి బాధ్యత మీరే వహించాలి. నాన్నగారు బ్రతికి వున్నప్పుడు నాకు పిల్లనిస్తామని ఎవరెవరు మా ఇంటి చుట్టూ తిరిగే వారో మీకు తెలుసు గదా. అందులో ఏదైనా ఒక సంబంధం కుదర్చండి. ప్రస్తుతం నా పరిస్థితి మీకు తెలిసిందే గదా ! ఈ ఇల్లు అమ్మేసేలోగా పెళ్లి చేసుకోవాలని బుద్ధి పుట్టింది. నాకు నా అనే వాళ్లెవరున్నారు ? పెళ్లయితే మామగారు అన్నీ చూసుకుంటారు. ఉద్యోగం ఇప్పించడమో లేదా చిన్న నర్సింగ్ హోమ్ కట్టించడమో? ఏమంటారు ?"

"ఇదేమంత భాగ్యం బాబూ. అలాగే కాని..." అని సందేహిస్తూ ఆగిపోయాడు.

"ఏమిటి శివరామయ్యగారూ ? ఏమిటి మీ సందేహం ? చెప్పండి"

"వాళ్లంతా లక్షాధికార్లు నేను మీ తరపున వెళ్లడం బాగుంటుందా? ఎవరైనా బంధువులు..."

కృష్ణమూర్తి అర్ధోక్తిలో అందుకుని 'నా కెవరున్నారు ? మీరే నా బంధువులు" అన్నాడు.

శివరామయ్య మారు మాట్లాడలేక పోయాడు. ఎటువంటి కుటుంబం ? ఎలా చితికి పోయిందీ ? అనుకున్నాడు. అతని కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

వారం తర్వాత శివరామయ్య కన్పించాడు ఏదో చెప్పాలని నోరు తెరవబోతుంటే "మీరేం చెప్పనక్కర్లేదు లెండి. మిమ్మల్ని చూస్తుంటేనే అర్థమైపోయింది." అంటూ తేలికగా నవ్వాడు కృష్ణమూర్తి.

"మీరు శ్రమ అనుకోకపోతే గరల్సు హైస్కూలుకి ఒకసారి వెళ్దాం వస్తారా?" అన్నాడు కృష్ణమూర్తి.

"అలాగే. నాకీ రోజు పని గూడా ఏమీ లేదు. మీతో తీరికగా కాలం గడుపుదామని ఆఫీసుకి సెలవు పెట్టాను." అన్నాడు శివరామయ్య.

"సరే పదండి."

ఇద్దరూ గరల్స్ హైస్కూల్‌కి వెళ్లారు.

"ఈ స్కూల్లో అరుణ అనే అమ్మాయి పనిచేస్తోంది. పెళ్లి సంబంధం లెండి. ఇప్పుడు నా పరిస్థితి మారిపోయింది గదా ! మీరు ఆ అమ్మాయికి అన్ని వివరాలు నా తరపున చెప్పాలి. ప్రేమ డబ్బు పోయాక నిలిచి వుంటుందని నమ్మకం ఏమిటి? ఆమె పెళ్లికి ఒప్పుకుంటుందో లేదో గదా?" అన్నాడు కృష్ణమూర్తి,

కాసేపటికి అరుణ వచ్చి వాళ్లిద్దర్నీ చూసి ఆశ్చర్యపోయింది.

"ఏదో పని మీద వచ్చినట్టున్నారే!" అన్నట్టు నవ్వింది ఆమె.

"చెప్పండి శివరామయ్యగారూ!" అన్నాడు కృష్ణమూర్తి ఆమె వైపు చెయ్యి చూపిస్తూ.

"అమ్మా! కృష్ణమూర్తి తండ్రి పోయాడు." అన్నాడు శివరామయ్య.

"తెలుసులెండి" అంది ఆమె.

"అంతేకాదు. ఆస్తి అంతా పోయింది. ఇప్పుడున్న ఇల్లు కూడా అమ్మితేగాని అప్పులు తీరవు."

"నా కన్నీ తెలుసు. ఇవన్నీ నాకిప్పుడు ఎందుకు చెప్తున్నారు?" తీవ్రంగా అంది శివరామయ్యవంక చూస్తూ.

"చెప్పవలసిన బాధ్యత గనుక,"

"మీకేం బాధ్యత ?"

"కృష్ణమూర్తికి ఇప్పుడు ఎవరున్నారు నేనే..."

"ఓహో..." అంది అరుణ కళ్లెగరేస్తూ,

"ఆ యిల్లు అమ్మేసేలోగా పెళ్లి చేసుకోవాలని అబ్బాయి ముచ్చట పడుతున్నాడు"

"అయితే "

"సూటిగా అడగండి శివరామయ్యగారూ! ఈ డొంకతిరుగుడు అంతా దేనికి?" అన్నాడు కృష్ణమూర్తి.

అరుణ కృష్ణమూర్తిని కోపంగా చూసింది.

అతను ఆమెను చూసి కొంటెగా నవ్వాడు.

**SCIENCE has Solved the PROBLEMS**
STOP GREY HAIR పిన్నవారుగా ఆగుపించండి. మీరు పిన్న వారైనట్లే మీకు అనిపిస్తుంది. (Feel)
Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్లనుంచి నల్లబడ్డట్లు చేస్తుంది. వెల బుడ్డి 1కి 8/-only. by M. O. Advance 3 బుడ్లు Rs. 12/- by Money order Advance.
M/s. UNITED COMMERCIAL COY
Beat No. 32, Ambala Cantt. 133001(N.I)
Correspond in English (A.MW/2/78)

దీపా పిల్స్ REGD.
వాడండి ముఖ్యంగా అలస్యమైన, శ్రమమగాకాక పోయిన్న బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు
SEALED PACKING 20 & 10 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs. SEENU & Co., MADRAS-21




# చేపపిల్ల

"అబ్బాయిని పెళ్లి చేసుకోవడం నీకు ఇష్టమేనా అమ్మా? నిర్మొగమాటంగా నీ అభిప్రాయం చెప్పు పెళ్లంటే నూరేళ్ల పంట."

అరుణ ఒక్క క్షణంపాటు తల వంచు కుంది. తర్వాత తలెత్తి కృష్ణమూర్తి వంక చూస్తూ "నేను డబ్బుని కాదు ప్రేమించింది" అంది చిరుకోపంతో.

కృష్ణమూర్తి నవ్వాడు.

"తేలిపోయిందిగా శివరామయ్యగారూ! పదండి వాళ్ల యింటికి వెళ్దాం" అన్నాడు.

"ఇప్పుడెందుకూ?" అన్నాడు శివరామయ్య ఆశ్చర్యంగా.

"అరుణ నాన్నగారి అనుమతి తీసుకుందాం" అన్నాడు కృష్ణమూర్తి.

"ఆయన ఎప్పుడో అనుమతి ఇచ్చాడు" అన్నాడు శివరామయ్య నవ్వుతూ.

"మీ కెలా తెలుసు?"

"నేనే అరుణ తండ్రిని." అన్నాడు శివరామయ్య నవ్వుతూ.

"మీరా!" అంటూ సంభ్రమాశ్చర్యాలతో కొయ్యబారి పోయాడు కృష్ణమూర్తి.

అరుణ ముసి ముసి నవ్వులు నవ్వుకుంది.

"అరుణ మీ అమ్మాయా? నాకు ఇన్నాళ్ళూ తెలియదు." అన్నాడు కృష్ణమూర్తి సంతోషంతో

"మీరు ప్రేమ గురించి తప్ప వేరే విషయాలు పట్టించుకుంటే గదా!" అని ఎత్తి పొడిచింది అరుణ.

"మూడో కంటికి తెలియకుండా నేనొక నాటకం ఆడాను" అన్నాడు కృష్ణమూర్తి.

"ఏమిటి?" అంది అరుణ.

"నాకు అప్పులు లేనే లేవు" అన్నాడు.

"మరి ఫ్యాక్టరీ, మిల్లు... అవన్నీ ఎందుకు అమ్మేశారు?" అన్నాడు శివరామయ్య ఆశ్చర్యపోతూ.

"నేను వృత్తిచేత డాక్టర్ని. నా కెందుకీ వ్యాపారాలు? చదువు సార్థకం చేసుకోవాలని నా ఉద్దేశం. వ్యాపారాలు వుంటే ఏకాగ్రత ఎక్కడ వుంటుంది? వ్యాపార దృష్టి వేరు. అందుకే అన్నీ అమ్మేసి డబ్బుగా మార్చేశాను. ఆ డబ్బుతో మంచి నర్సింగ్ హోమ్ కట్టిస్తాను. ఏమంటారు?" అన్నాడు కృష్ణమూర్తి